teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 7 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 6 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## మర్రి మొక్కను నాటిన ప్రధాని మోదీ

మొక్కలు నాటే కార్యక్రమానికి మోదీ నాయకత్వం

ఢిల్లీలో 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభం




05




## తాజాగా మరోసారి వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ

రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు వర్షాలు పడే ఛాన్స్

తెలంగాణ బ్యూరో, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఇటీవల వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గత రెండు మూడు రోజుల నుంచి తెలంగాణలో

మిగతా 2 లో



భారతదేశంలో ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా విస్తరిస్తోంది, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ దిగ్గజాలు, షాప్సీ వంటి బడ్జెట్ -ఫ్రెండ్లీ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారులకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను, ఆకర్షణీయమైన ఆఫర్‌లను అందిస్తున్నాయి. సౌలభ్యం, వివిధ రకాల ఉత్పత్తులు, తక్కువ ధరలు ఆన్‌లైన్ షాపింగ్‌ను ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. మొబైల్ ఫోన్‌లు, ఇంటర్నెట్ వ్యాప్తి పెరగడంతో, చాలా మంది ప్రజలు తమ ఇళ్ల నుంచే షాపింగ్ చేయడానికి మొగ్గు చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆన్‌లైన్ షాపింగ్ క్రమంగా విస్తరిస్తోంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ మెరుగుపడటం, డిజిటల్ అక్షరాస్యత పెరగడం, తక్కువ ధరలకు స్మార్ట్‌ఫోన్‌ల లభ్యత గ్రామీణ వినియోగదారులను ఆన్‌లైన్ షాపింగ్ వైపు ఆకర్షిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రజలు తమ స్థానిక దుకాణాల్లో లభ్యం కాని ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయగలుగుతున్నారు. దుస్తులు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇట్టి డిమాండ్ పై భారత దేశంలో ఆన్లైన్ షాపింగ్ పై ఓ సంస్థ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో విస్తుపోయే విషయాలను వెల్లడించింది.




# దక్షిణాదిలో ఆన్‌లైన్ షాపింగ్‌లో తెలంగాణ టాప్

## కేంద్ర గణాంకాల శాఖ సర్వేలో వెల్లడి




తెలంగాణ బ్యూరో, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఆన్‌లైన్ షాపింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సినక్కర్లేదు. పెద్దవారి నుంచి చిన్నవారి వరకు ఆన్‌లైన్ షాపింగ్ గురించి తెలిసిందే. ఈ తరుణంలో ఏ వస్తువు కావలన్న ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో పట్టణంలోనే కాదు గ్రామీణ

మిగతా 2 లో

- డిజిటల్ యుగంలో దూసుకుపోతున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాలు
- టెలీకామ్-2025 పేరుతో ఆన్‌లైన్ కొనుగోళ్లపై సర్వే
- దేశంలో 24.5% కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే కొనుగోళ్లు
- తెలంగాణలో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారు 35.1%



## బాలికల రక్షణ కోసం స్నేహ కమిటీలు

ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటన

స్వీయ రక్షణ టీములుగా పనిచేయనున్న స్నేహ కమిటీలు

ప్రతి మూడు నెలలకు ఒకసారి సదస్సులు నిర్వహిస్తాం

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరుగుతున్న మేధోమథన సదస్సు ముగింపు సభలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి

మిగతా 2 లో

## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమం విజయవంతం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

02





తెలంగాణ కేబినెట్ సమావేశంలో

## కీలక నిర్ణయాలు

- ఉద్యోగుల డిమాండ్లు,
- గ్రామీణ రోడ్ల ఆధునీకరణపై దృష్టి
- ములుగు జిల్లాలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిర్ణయం

.. వివరాలు 2లో

## హైదరాబాద్లో యుద్ధ విమాన భాగాల ఉత్పత్తి యూనిట్

అతి పెద్ద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధం



.. వివరాలు 2లో



## డీజీపీకి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నోటీసులు

డ్రైవర్ మృతిని సుమోటోగా స్వీకరించిన కమిషన్

ఘటనపై నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు జారీ

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డీజీపీ జితేందర్‌కు జాతీయ మానవ-నహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. గత నెల 13వ

మిగతా 2 లో




## ప్రపంచంలో ప్రతి నిమిషం 20 లక్షల ప్లాస్టిక్ సంచులు పంపిణీ

ఈ మేరకు నివేదికలు వెల్లడిస్తున్నాయ్

ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు సంయుక్త కృషి అవసరం

మంత్రి కొండా సురేఖ అభిప్రాయం వ్యక్తం


.. వివరాలు 2లో



## ఆర్సీబీ విజయోత్సవాల్లో అభిమానుల తీరుపై సీపీ ఆనంద్ అసహనం

అనాగరిక ప్రవర్తనను ఎక్స్ ఖాతాలో వెల్లడి

02



## ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ తొక్కిసలాటపై స్పందించిన బృందం

తీవ్ర విచారం వ్యక్తం.. కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటన

## తెలంగాణలో గ్రీన్ కవర్ 24% నుంచి 31%కి పెరుగుదల



హరిత హారం కార్యక్రమం హరిత విప్లవాన్ని సృష్టించింది

కేసీఆర్ నాయకత్వంలో అమలైన హరితహారం

05

## పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాలి

భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు పెంపకమే పరిష్కారం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



05




## గురుకుల కాలేజీల అడ్మిషన్లకు 2వ దశ ఫలితాలు విడుదల

విడుదల చేసిన సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బీసీ గురుకుల జూనియర్ కాలేజీల అడ్మిషన్లకు సంబంధించి రెండవ దశ ఫలితాలు విడుదలయ్యాయి. తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకుల విద్యా సంస్థ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి

మిగతా 5 లో

# దక్షిణాదిలో ఆన్‌లైన్ షాపింగ్‌లో తెలంగాణ టాప్

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లోనూ ఆన్‌లైన్ షాపింగ్ పెరుగుతుంది. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో అనేక ఈ-కామర్స్ సంస్థలు, దుకాణదారులు వివిధ రకాల వస్తూత్పత్తులను ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇస్తే ఇంటికి చేర్చుతున్న విషయం తెలిసిందే. దీంతో పల్లే ప్రజలు కూడా తమకు కావాల్సిన వస్తువులు, సరుకులు ఆన్‌లైన్‌లోనే ఆరర్ పెట్టుకుంటున్నారు. ఇదిలా ఉంటే ప్రతి ఏటా పండుగల సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్ చేయడానికి వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడుతారు. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఆకట్టుకోవడానికి కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటిస్తాయి. దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది, ఆషాడం ఈ పండుగలలో పలు కంపెనీలు ఎన్నో ఆఫర్లు ప్రకటిస్తాయనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆన్‌లైన్ షాపింగ్‌లో ఏ రాష్ట్రం మొదటి




స్థానంలో ఉందో అనే అంశం పై తాజాగా కేంద్ర గణాంకాల శాఖ సర్వే నిర్వహించింది. ఈ ఏడాది జనవరి- మార్చి మధ్యలో కాంప్రెహెన్సివ్ మోడ్యులర్ సర్వే, టెలికామ్-2025' పేరుతో ఆన్‌లైన్ కొనుగోళ్లపై నిర్వహించిన సర్వేలో కీలక విషయాలు వెల్లడించింది. సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 24.5% కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో తెలంగాణలో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారు 35.1% ఉన్నట్లు సర్వే వెల్లడించింది. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో 23.4% శాతంగా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత చండీగఢ్, గోవా, దాద్రా- నగర్‌హవేలీలు ఈ విషయంలో టాప్‌లో నిలిచాయి. అక్కడ 50%కి పైగా కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే షాపింగ్ చేస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏపీ చివరి స్థానంలో ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ షాపింగ్ చేసే కుటుంబాలు జాతీయస్థాయి సగటు (16%)తో తెలంగాణ సమానంగా నిలిచిందని పేర్కొంది. ధ్రప్రదేశ్ 16.6%గా నమోదైనట్లు సర్వేలో వెల్లడించింది.

## ప్రపంచంలో ప్రతి నిమిషం 20 లక్షల ప్లాస్టిక్ సంచులు పంపిణీ

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం అని మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలని, సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. గురువారం హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం' అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. నేడు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదని అన్నారు. అందుకే, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా ద్రుష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. 1960, 1970ల నుంచి సముద్రాలలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతోందన్నారు. భారత్ ప్రతి ఏడాది సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నిపుణులు చెబుతున్నారన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్-యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు.

నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శ్రాస్తవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి ఏడాది 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని తెలిపారు. 1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ రోజు కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు. కాగా, 2018లో, భారత్ 2022 నాటికి సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందనీ మంత్రి వెల్లడించారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ ఏడాది ఆగస్టు-2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్చలు జరపనున్నదన్నారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టికును మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5%=%లను-రిఫ్యూజ్ (తిరస్కరించాలి), రెడ్యూస్ (తగ్గించాలి), రీయూజ్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)-పాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్‌ను వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్‌లు, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్‌లు, పునర్వినియోగ కంటైనర్‌లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రతి పౌరుడినీ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, రీసైక్లింగ్‌కు సహకరించాలని ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్టు సురేఖ చెప్పారు. బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్, ప్లాంట్ ఆధారిత ప్లాస్టిక్‌ను సపోర్ట్ చేద్దామన్నారు.

## ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ తొక్కిసలాటపై స్పందించిన బృందం

### తీవ్ర విచారం వ్యక్తం.. కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటన



న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన దుర్ఘటన గురించి తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 విజయోత్సవ పరేడ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 33 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై ఆర్సీబీ బృందం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. మరణించిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. అలాగే, గాయపడిన వారి సహాయార్థం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటన బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం గేట్ వద్ద 2-3 లక్షల మంది ఆర్సీబీ అభిమానులు గుమిగూడడం, ఇరుకైన గేట్లు, సరైన సమాచారం, ఏర్పాట్లు లేకపోవడంతో జరిగింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం కూడా మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం, గాయపడిన వారికి ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించారు. అలాగే కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున అదనపు సాయం అందజేయనున్నట్టు పేర్కొంది.

## డీజీపీకి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

తేదీన రాజేంద్రనగర్ పోలీసుల వేధింపులతో ఆటో డ్రైవర్ చనిపోయాడు. గండిపేటకు చెందిన మొహమ్మద్ ఇర్ఫాన్ వేధిస్తున్నాడు అంటూ అతడి భార్య రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రాత్రి 7:30 గంటల సమయంలో పోలీసులు అతడిని స్టేషన్‌లోని ఓ గదికి తీసుకువెళ్లి రబ్బర్ బెల్టుతో కొట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ఇర్ఫాన్ పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన తరవాత మెట్లపై వాంతులు చేసుకుని కుప్పకూలి పడిపోయాడు. తరవాత కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అతడు చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఇర్ఫాన్ మృతికి రాజేంద్రనగర్ పోలీసులే కారణం అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు తీవ్రంగా కొట్టడం వల్లనే చనిపోయాడని చెబుతున్నారు. డ్రైవర్ మృతిని జాతీయ మానవహక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

## బాలికల రక్షణ కోసం స్నేహ కమిటీలు

మొదటి పేజీ తరువాయి



దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామని కీలక అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీములను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం ప్రతిష్ట విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్% ౨% చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని, బాల్యవివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామసభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని, ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని వివరించారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలని, అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామన్నారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలన్నారు. అంగన్వాడి గదుల్లోని దేశ భవిష్యత్తు ఉందని, కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బందని కొనియాడారు. కరీంనగర్‌లో ప్రతి శుక్రవారం అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను హాజరును పెంచాలని అన్నారు.

## ఆర్సీబీ విజయోత్సవాల్లో అభిమానుల తీరుపై సీపీ ఆనంద్ అసహనం

### అనాగరిక ప్రవర్తనను ఎక్స్ ఖాతాలో వెల్లడి



హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో ఇటీవల ఆర్సీబీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) విజయం నేపథ్యంలో అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఐపీఎల్ 18వ కప్ గెలిచిన సందర్భంగా బెంగుళూరు టీం విజయోత్సవ ర్యాలీ జరిగిన సమయంలో పలుచోట్ల చోటు చేసుకున్న తొక్కిసలాటలు, అనాగరిక ప్రవర్తనను ఆయన ఎక్స్ (పూర్వపు ట్విట్టర్) ఖాతాలో వివరించారు. ఈ సందర్భంగా సీపీ పోస్టు చేసిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

**ఇది ప్రపంచ కప్ కాదు**

ఆర్సీబీ విజయం సందర్భంగా యువత గుంపులుగా అర్థరాత్రి రోడ్లపైకి రావడం, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, సెక్రటేరియట్ వద్ద అడ్డదిడ్డంగా హంగామా చేయడం వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడినట్టు తెలిపారు. ఇది భారత క్రికెట్ జట్టు గెలిచిన ప్రపంచకప్ కాదని, వాణిజ్య ప్రాతిపదికన నడిచే ఒక ప్రైవేట్ ఫ్రాంచైజీ జట్టు గెలుపు మాత్రమే అని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. అంతేకాదు ఆ జట్టులో హైదరాబాద్‌కు చెందిన ఒక్క ఆటగాడు కూడా లేడని గుర్తు చేశారు.

**రాత్రిపూట హంగామా, ప్రమాదకర విన్యాసాలు**

విజయోత్సవాల పేరుతో యువకులు రాత్రిపూట రోడ్డుపై మోటారుసైకిళ్లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని, పరిస్థితిని తక్షణమే అదుపులోకి తేవడానికి నైట్ డ్యూటీ ఆఫీసర్లు పెద్ద ఎత్తున సిబ్బందిని రంగంలోకి దింపినట్టు తెలిపారు. యువకులు చేసిన అల్లర్ల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం కొంత ఊరట అయినప్పటికీ, ఇటువంటి ఘటనల వల్ల భవిష్యత్తులో అపార ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

**ఇది భద్రతకు ముప్పు**

అనుమతి లేకుండా, అకస్మాత్తుగా గుంపులుగా రోడ్లపైకి వచ్చి చేయబడుతున్న ఈ రకమైన పోకిరి చేష్టలు ప్రజా భద్రతకు ప్రమాదకరమని సీపీ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందిన సమాచారంతో ప్రజలు ఇలా అనూహ్యంగా రోడ్డుపైకి రావడం ఇప్పుడు పోలీసులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు.

**ఇలా అయితే ఎలా?**

ఇలాంటి చర్యల వల్ల నగరంలో ఏదైనా ప్రాణనష్టం జరిగినపుడు దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ఇలాంటి కార్యక్రమాలకు ముందస్తుగా అనుమతులు లేవు, భద్రతా ఏర్పాట్లూ లేవు. దీంతో పోలీసులు ఒక్కసారిగా ఆ స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు చేయాల్సి వస్తోంది. ప్రతి సందర్భంలో పోలీస్ సేవలు అందించడం మానవపరంగా సాధ్యం కాదని సీపీ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా యువతతో పాటు తల్లిదండ్రులు, సమాజం మొత్తం చైతన్యవంతం కావాలని, సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలంటూ ఆయన సూచించారు. జరగాల్సిన చోట ఆనందాలు జరుపుకోవడం తప్పు కాదన్నా, భద్రతా పరంగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.

## గురుకుల కాలేజీల అడ్మిషన్లకు 2వ దశ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి

గాను ఈ మేరకు జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు సంబంధించి రెండవ దశ ఫలితాలు ప్రకటించారు. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ల ద్వారా పరిశీలించవచ్చునని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ https://mjptbcwreis.telangana.gov.in, అలాగే https://mjpabcwreis.cgg.gov.inలను ఓపెన్‌చేసుకుని గత సంవత్సరాల వరకు ప్రవేశ పరీక్ష ఆధారంగా సీట్లు కేటాయించగా, ఈ ఏడాది నుండి ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండానే 10వ తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతోందని బడుగు సైదులు తెలిపారు. ఫలితాల్లో ఎంపికైన విద్యార్థులు తగిన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకొని, ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు సంబంధిత కాలేజీల్లో అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.



## తాజాగా మరోసారి వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ

మొదటి పేజీ తరువాయి

ఎండలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉదయాన్నే భానుడు తీవ్ర ప్రభావం చూపుతున్నాడు. కానీ, సాయంత్రం కాగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతుంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు వీస్తున్నాయి. అయితే తాజాగా మరోసారి హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించిన విషయం తెలిసిందే. దీంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు తెలంగాణలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయి. ఈ తరుణంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో రాబోయే 3 గంటల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తాజాగా వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. యాదాద్రి, జనగామ, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో పిడుగుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దు అని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమం విజయవంతం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమం విజవంతంగా ముగిసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకారంతో ఎంపిక చేయబడిన అభ్యుదయ రైతులకు ఆయా జిల్లాల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా విత్తన పాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గురువారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ఇప్పటివరకు సుమారు 2500 క్వింటాళ్ల నాణ్యమైన మూల విత్తనాన్ని రాష్ట్రంలోని అన్ని రెవిన్యూ గ్రామాల్లో ఎంపిక చేయబడిన 35వేల మంది అభ్యుదయ రైతులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వరిలో 20 వేలు, జొన్నలో 1,522, కందిలో 4,568, పెసరలో 8,910 విత్తన కిట్లను రైతాంగానికి అందించడం జరిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 2,192 కిట్లను, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లాలో అత్యల్పంగా 379 విత్తన కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని అందుకున్న రైతులు, సరైన యాజమాన్య పద్ధతులు పాటించి వచ్చిన దిగుబడిని గ్రామంలోని ఇతర రైతులకు పంపిణీ చేయడం ద్వారా రానున్న రెండు, మూడు సంవత్సరాలలో ప్రతీ గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతాంగానికి నాణ్యమైన విత్తనం అందించాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా ప్రణాళికలు సిద్ధం చేసి, అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి రైతు ప్రయోజనకరమైన వినూత్న కార్యక్రమాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులను అభినందించారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గురువారం తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల డిమాండ్లపై లోతైన చర్చ జరిగింది. ఉద్యోగుల డీఏ (కరువు భత్యం) చెల్లింపు, కాళేశ్వరం కమిషన్ విచారణ, ఎన్డీఎస్ఏ నివేదిక, మరియు బనకచర్ల అంశంపై మంత్రివర్గం చర్చించింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**కేబినెట్ తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:**

గ్రామీణ రోడ్ల ఆధునీకరణ: రాష్ట్రంలోని గ్రామీణ రోడ్లను ఆధునీకరించాలని కేబినెట్ నిర్ణయించింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి.

మహిళా స్వయం సహాయక బృందాలకు బీమా: మహిళా స్వయం సహాయక బృందాలకు (SHGs) ప్రమాద బీమా మరియు లోన్ బీమా చెల్లింపునకు రూ. 70 కోట్లు కేటాయించాలని కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది మహిళా సాధికారతకు దోహదపడుతుంది.

ములుగు జిల్లాలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ: ములుగు జిల్లాలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు 12 ఎకరాల భూమిని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

ఈ నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చాటిచెప్పాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## హైదరాబాద్లో యుద్ధ విమాన భాగాల ఉత్పత్తి యూనిట్

హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరానికి మరో ప్రతిష్టాత్మక కంపెనీ రాబోతోంది. భారత్‌లో నెలకొల్పబోయే రాఫెల్ యుద్ధ విమాన భాగాల ఉత్పత్తి యూనిట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం అయింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, డసాల్ట్ ఏవియేషన్ కలిసి రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్ తయారీ కోసం నాలుగు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో అతి పెద్ద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. ఇది ఫ్రాన్స్ బయట రాఫెల్ ఫ్యూజ్‌లేజ్‌లు తయారయ్యే తొలి యూనిట్ గా గుర్తింపు పొందనుంది. ఈ ఉత్పత్తి కేంద్రం 2028 నుంచి రాఫెల్ విమానాలకు కావాల్సిన లాటరల్ షెల్స్, సెంట్రల్, ఫ్రంట్ సెక్షన్‌లను తయారు చేస్తుంది. నెలకు రెండు ఫ్యూజ్‌లేజ్‌ల వరకూ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ 'మేక్ ఇన్ ఇండియా, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల మేరకు ఏర్పాటు అవుతోంది. భారత్‌ను ప్రపంచ ఏరోస్పేస్ సరఫరా చెయిన్ లో కీ ప్లేయర్ గా మార్చనుంది. అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ ఉద్యోగాలను కూడా కల్పిస్తుంది. శ్రామికుల నైపుణ్యాలను పెంచుతుంది. డసాల్ట్‌తో ఈ భాగస్వామ్యం భారత్‌తో 70 ఏళ్ల సంబంధాన్ని మరింత బలపరచనుంది. రాఫెల్ ఉత్పత్తిని మరింత వేగవంతం చేస్తుందని డసాల్ట్ సీఈఓ ఎరిక్ ట్రాపియర్ తెలపగా ఈ ఒప్పందం భారత ఏరోస్పేస్ రంగంలో మైలురాయిగా నిలుస్తుందని టీఏఎస్ఎల్ సీఈఓ సుకరన్ సింగ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ కేవలం భారత్ కోసమే కాక ప్రపంచ మార్కెట్‌లకూ కూడా యుద్ధ విమాన విడి భాగాలను సరఫరా చేయనుంది.



# నూతన దంపతులను ఆశీర్వదించిన పోరిక గోవింద్ నాయక్



ములుగు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని రామయ్య పల్లి గ్రామంలో బానోత్ సమ్మయ్య పద్మ దంపతుల కుమారుడు వినోద్ తో రమాదేవి వివాహము జరిగినది. నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ వారి వెంట వివాహ వేడుకల్లో అమర్ సింగ్,ఓదేలు మరియు తదితరులు పాల్గొని వివాహ జంటకు ఆశీర్వదించారు.

# బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం



మహబూబాబాద్ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాదన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్టీవో సాయి చరణ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మర్రిపేడ పి శాంత కుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

# బెస్టు అవైలబుల్ స్కూల్ స్కీం నందు ప్రవేశాలకు ధరకాస్తుల స్వీకరణ

మహబూబాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన విద్యార్థిని / విద్యార్థులకు తెలియచేయునది ఏమనగా, సంక్షేమశాఖ తెలంగాణా ప్రభుత్వం వారు 2025 - 2026 విద్యా సంవత్సరమునకు గాను "బెస్టు అవైలబుల్ స్కూల్ స్కీం" క్రింద 3వ 5వ, మరియు 8వ, తరగతి యందు ప్రవేశమునకు దరఖాస్తులు చేసుకోవాలని ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ పి.ఓ. చిత్రామిశ్ర నేడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి / విద్యార్థిని తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ వారికీ రూ.1,50,000/- అర్బన్ వారికీ రూ. 2,00,000/- లోపు ఉండవలెనని విద్యార్థులకు లాటరి పద్ధతిన డ్రా తీయబడునని. ఇట్టి దరకాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము మహబూబాబాద్ లో తేది: 09-06-2025 నుండి చివరి తేది: 13-06-2025 సాయత్రం 5.00 లోపు దరఖాస్తు చేసుకోగలరన్నారు. ఇట్టి ధరకాస్తులను పరిశీలించి డ్రా తీయబడునన్నారు. మొత్తం (73) సీట్లలో 3వ, తరగతికి 50%, 5వ, తరగతికి 25%, 8వ తరగతికి 25% చొప్పున కేటాయించబడునని మొత్తం సీట్లలో 33% బాలికలకు కేటాయించబడునని, ఒక కుటుంబంనుండి ఒక్కరు మాత్రమే ఈ స్కీం క్రింద అర్హులని, బాలికలకు ఈ నిభందన వర్తించదన్నారు. దరఖాస్తు ఫారములు ఉపసంచాలకులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము, IDOC మహబూబాబాద్, మరియు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, కొత్తగూడ మరియు మహబూబాబాద్ నందు 09-06-2025 నుండి తీసుకొని పూర్తి చేసిన అప్లికేషనులు అదే ఆఫీస్ ల నందు 13-06-2025 సాయంత్రం 5.00 లోపు సమర్పించవలెనన్నారు.

**తప్పనిసరిగా జతచేయవలసిన ధ్రువపత్రములు**

1. కులము ధ్రువికరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే మీ సేవ ద్వారా తీసుకున్నది.
2. ఆదాయం ధ్రువికరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే 01-04-2025 తరువాత మీ సేవ ద్వారా తీసుకున్నది.
3. నివాస ధ్రువీకరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే మీ సేవ ద్వారా తీసుకున్నది.
4. బొనఫైడ్ సర్టిఫికేట్ ప్రస్తుతము చదువుతున్న పాఠశాల నుండి.

5.ఆదార్ కార్డు. 6. విద్యార్థుల పాస్ ఫోటోలు (04)

# భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు దరఖాస్తు చేస్తుండగా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ఆన్లైన్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా అర్జీల స్వీకరణకు ఏర్పాటు చేసిన వివిధ సహాయక కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అధికారులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో సంభవించే వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశపు హాలులో వర్షాకాలంలో వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే వర్షాకాలంలో వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాకు ప్రత్యేక రిజర్వ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2023వ సంవత్సరంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని, చెరువులు తెగిపోయి మోరంచపల్లి గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాలు వరద ముంపు గురయ్యాయని తెలిపారు. అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా చెరువులను పరిశీలించి పటిష్టతను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. చెరువు కట్టలను పరిశీలించాలని సూచించారు. చెరువులలో నీటి నిల్వలపై ప్రతి రోజు పై నివేదికలు అందించాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు కల్వర్టులు, లోలెవల్ వంతెనలు, పాత వంతెనలను పరిశీలించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతి, మున్సిపాల్టీ అధికారులు గ్రామాలు, పట్టణ పరిధిలో వరదలు సంభవించే ప్రాంతాలల్లో చెత్త చెదారాలను తొలగించి. మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలన్నారు. వరద ప్రవాహానికి నీటి మునిగే గ్రామాలలో కాలువలల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని సూచించారు. నీటి నిల్వలు వల్ల మురుగునీటి కాల్వల నుండి నీరు పారి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. గ్రామాలలోను, మున్సిపల్ పరిధిలోను శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వర్షాల సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అంటు వ్యాధులు నియంత్రణకు దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వరదలు సంభవించే ప్రాంతాలల్లోను, వాగులు, చెరువు కట్టలు, ముంపు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వరిగిపోకుండా దృఢంగా ఉండేంలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్య శాఖ ద్వారా గ్రామాల వారిగా గజ ఈతగాళ్లను అందుబాటులో తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ముంపు ప్రాంత రైతులను అప్రమత్తం చేయాలని ఎరువులు, ఇతర వ్యవసాయ సంబంధిత వస్తువులు భద్రపరిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. వరదలు సమయంలో వ్యవసాయ పనిముట్లు ముంపుకు గురికాకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలలో భాగంగా ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలను తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వ్యాప్తి నిరోదానిక్ ఆయిల్ బాల్స్ వేయాలని, ఆశా సిబ్బంది గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో కావలసిన వ్యాక్సిన్ లు ,ఇతర మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ డబ్ల్యూ ఈఎస్ శాఖ ద్వారా త్రాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని క్లోరోస్కోప్ పరికరం ద్వారా ప్రతి రోజు నీటి నాణ్యతలను పరిశించాలని తెలిపారు. అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్ అధ్వర్యంలో 20 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదేని సమయంలో ఎక్కడ చెరువులు తెగినా వరదలు వచ్చిన అధికారులు వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని పోలీస్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని గత 5 సంవత్సరాలలో తహసీల్దార్ లు తమ మండలాల పరిధిలో ఎక్కడ ఎక్కడ వరదలు సంభవిస్తాయో అట్టి ప్రాంతాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు గజ ఈతగాళ్ల, అందుబాటులో ఉన్న బోట్లను రెడీ చేసే పెట్టుకోవాలని అందరూ అధికారులు సమన్వయంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి, డిఆర్డీఓ, తహశీల్దార్లు, ఎంపిడిఓలు,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా బడిబాట నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్య బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు.

**ప్రధాన కార్యక్రమాలు:**

జూన్ 6వ తేదీన గ్రామసభలు నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని, బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి గ్రామ విద్యా రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. 8 నుండి 10వ తేదీ వరకు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పించాలని సూచించారు.

జూన్ 11: పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ సమాఖ్యలు, గ్రామ పెద్దలు తదితరులతో సమావేశం నిర్వహించి 6 నుండి 10 వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలు పరిశీలన చేయాలన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని తెలిపారు.

జూన్ 12: విద్యా లయాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పండుగ వాతావరణంలో విద్యార్థుల ను ఆహ్వానం పలకాలని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ చేపట్టి విద్యార్థులను అభినందించాలని సూచించారు.

జూన్ 13: సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. బాలసభలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్య యొక్క ప్రాధాన్యత ను వివరించాలన్నారు.

జూన్ 16: శాస్త్ర ప్రదర్శనలు, డ్రాయింగ్, కథల పోటీలుతో పాటు విద్యార్థులు కమ్యూనిటి సభ్యులు ప్లే కార్డ్స్, స్లొగన్స్ తో ప్రదర్శన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఐ కెన్ రీడ్ లేదా ఐ కెన్ కౌంట్ వంటి గుర్తింపు బ్యాడ్జ్ ఇవ్వాలన్నారు.

జూన్ 17: విద్య, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని తెలిపారు. నూరి5 శాతం నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలకార్మికులు లేకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు, కమ్యూనిటి సభ్యులు ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు కల్పించే సౌకర్యాలు వివరించాలన్నారు. 10, ఇంటర్ పాసైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆహ్వానించి విద్య యొక్క ప్రాధాన్యత వివరించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కు, కెజిబివి విద్యార్థులకు అందించే సౌకర్యాలు తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. బాలికలకు.కల్పిస్తున్న స్పెషల్ డిఫెన్సె కార్యక్రమాలు, బాలికల రక్షణకు కల్పిస్తున్న హక్కులు, చట్టాలు తెలియ చేయాలని తెలిపారు.

జూన్ 18: పాఠశాలల్లో డిజిటల్ సౌకర్యాలు, చెట్లు పెంపకం, కిచెన్ గార్డెన్స్ నిర్వహణ చేయాలన్నారు.

జూన్ 19: ముగింపు రోజున స్పోర్ట్స్ డే చేయాలని, ఆటలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందచేయాలని తెలిపారు. బడిబాటలో నమోదు అయిన విద్యార్థులు వివరాలు ప్రతి రోజు ఆన్లైన్ చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ లను నియమించాలని తెలిపారు.

సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిల్లో బడి బాట డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల జాభితా సేకరించి బడి ఈడు వయసున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్యలు సమావేశంలో అవగహన కల్పించాలని, తద్వారా ప్రభుత్వ బడులల్లో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవి రాజేందర్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, రాజరత్నం, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, కార్మిక శాఖ అధికారి వినోదా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

## ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి

## డిపో మేనేజర్ ఇందు వివరాలు వెల్లడి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు. గురువారము రోజున భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు.

TOUR 1 :- ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండ పోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి -భూపాలపల్లికి Express బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు :-680/-

TOUR 2 :- ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర్ణశాల, మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి -భూపాలపల్లికి Express బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు:- 700

TOUR 3 - ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి Express బస్సు చేరుకుంటుదని . ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు:-770/-

TOUR 4 :- రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఆలంపూర్ జోగులాలు దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి super Luxury చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ -పోనూ చార్జీలు:- 1700/-

TOUR5 : - రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనక - దుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి super luxury చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ చార్జీలు :-2150/- ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించాముని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. పూర్తి సమాచారం కోసం :- 9959226707, 9701967519, 9849425319, 9908336391 సంప్రదించవచ్చు.

# చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూరు, జూన్ 05 (తీన్మార్ న్యూస్): గురువారం ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు.శివాజీ మహరాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని, ఆయన కేవలం యుద్ధతంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు.ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని, సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడు అన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పబ్లిక్ గార్డెన్స్లో కలెక్టర్, డిఎఫ్ ఓ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని అన్నారు. పారిశ్రామికరణ వల్ల భారతదేశంలో 1980లో ప్లాస్టిక్ దైనందిన జీవితంలో వినియోగించడం ప్రారంభమైందన్నారు. దీని వాడకం అత్యంత ప్రమాదకరమైనదని క్యాన్సర్ వంటి భయానక వ్యాధులు వస్తున్నాయన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే తిరిగి సనాతన ధోరణిలోకి వెళ్లి మన జీవన శైలిలో మార్పు తీసుకురావాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలించినప్పుడే పర్యావరణ దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాటించాల్సిన నిబంధన పై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్స్ వాడకంతో కలిగే నష్టాలను తెలియజేయాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలన్నారు. ప్రభుత్వం నుండి వనమహోత్సవాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. విరివిగా మొక్కలు నాటి వాటిని బాధ్యతగా పరిరక్షించాలన్నారు. ప్లాస్టిక్ సంచులు కప్పులకు బదులుగా పర్యావరణ అనుకూల పదార్థాలను ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, ప్లాస్టిక్కు నిర్మూలించుటకు తమ వంతు కృషి చేస్తామని కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటానికి రోజువారి జీవితంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, దానికి బదులు వస్త్ర సంచులు, రీసైకిల్ అయ్యే పదార్థాలను వినియోగించాలని కోరారు. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి అనే అంశంపై హనుమకొండ వరంగల్ జిల్లాలోని విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు జ్ఞాపికలతో కలెక్టర్ సన్మానించారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన ఎన్జీవో లకు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఉమ్మడి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత, ఎన్ఐటి ప్రొఫెసర్, వేణు వినోద్, డాక్టర్ శ్రీనివాస్, గణేష్ ఈ కో కంపెనీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలి**

**ఇంచర్ల ఏకో పార్క్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**



ములుగు జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాడాలని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ శోభన్, ఎఫ్ ఎస్ ఓ రవీందర్, మమత, ఎఫ్ బి ఓ లు శ్యామ్ సుందర్, శ్యామ్ ప్రసాద్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ధర్మసాగర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన**





హనుమకొండ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ధర్మసాగర్ లోని రేషన్ దుకాణంలో తనిఖీ కలెక్టర్**



హనుమకొండ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల బియ్యం వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ కు వచ్చిన బియ్యం బస్తా లను పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు అక్కడికి వచ్చిన కార్డుదారులతో కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో వచ్చిన సన్న బియ్యన్ని తీసుకున్నారా, ఎన్ని కిలోలు తీసుకున్నారు, సన్న బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, తదితరులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం రైతు వైదిక లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వెంకటాపూర్ మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 09 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు



**కే హబ్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం**

**ముఖ్య అతిధిగా హాజరైన యూనివర్సిటీ వీసీ**

హన్మకొండ కేయూ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్లాస్టిక్ రహిత సమాజం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రతినపూనింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు అనే నినాదంతో కాకతీయ విశ్వవిద్యాలయంలోని కే హబ్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాపరెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి రాంచంద్రం, ప్రిన్సిపాల్ టీ. మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ మమత, ఎగ్జామినేషన్ కంట్రోల్లర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, మాస్టర్ ఆఫ్ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ హెచ్ఓడి చిలివేరు రాజకుమార్, జియాలజీ హెచ్ఓడి మల్లికార్జున, డాక్టర్ కె వి ఎస్ నరేందర్, డాక్టర్ ఎంకే సుమంత్, డాక్టర్ నాగేశ్వరరావుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని పచ్చదనాన్ని పెంపొందించడానికి, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సంగె%శీ% మండలంలోని కాపులకనపర్తి , పల్లారుగూడెం గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు గురువారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా భూసమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటిన అదనపు కలెక్టర్**



జనగామ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్టేషన్ ఘన్పూర్ లో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యటించి మున్సిపల్ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితం కోసం పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లి రోజు, వివిధ పండుగలు, శుభకార్యాలలో ఒక మొక్కను నాటడం అలవాటుగా పెట్టుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సందర్శించి మున్సిపల్ కమీషనర్ తో కలిసి అధికారులు, సిబ్బందితో కార్యకలాపాలను సమీక్షించారు. విధులకు సకాలంలో హాజరుకావాలన్నారు. నిర్ణీత సమయంలో పన్నుల వసూళ్లు జరగాలన్నారు. నిరంతరం త్రాగునీటిని క్లోరినేషన్ చేస్తూ సరఫరా సజావుగా కొనసాగాలన్నారు. మురుగు కాలువలను శుభ్రపరచాలని, మురికివాడలలో ప్రాధాన్యత నిస్తూ పారిశుధ్యం మెరుగు పరుస్తూ బ్లీచింగ్ చేయించాలన్నారు. ఎల్లవేళలా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వీధి లైట్లు లేనిచోట ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదులు వస్తే రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ ల నిర్వహణ చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2025 ఎంపికకు దరఖాస్తులు చేసుకునేందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉందని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులని తెలిపారు. నూతన సృజనాత్మక ఆవిష్కరణలు, పర్యావరణం, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు తదితర వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు https:///awards.gov.in వెబ్ సైట్ నందు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు

## ముఖ్యమంత్రి రేవంత్ కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు

## ప్రపంచ స్థాయిలో మారుమోగునున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి

## ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 05 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది. యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు

UG (B.Sc%) ప్రోగ్రాంలో Geology, Environmental Science, Geophysics, Geochemistry, PG (M.Sc%) ప్రోగ్రాంలో Geology, Environmental Science, Geophysics, Geochemistry, Ph.D ప్రోగ్రాంలో UGC నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న Mining Engineering, Computer Science & Engineering, Electrical & Electronic Engineering, Electronics & Communication Engineering, Information Technologyలలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

మంత్రి తుమ్మల కృషి మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**యువతకు ఉద్యోగం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

**దేశ స్థాయిలో ఖ్యాతి**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.

# పారేయకండి.. ఊయలలో వేయండి

- చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం
- త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటాం
- త్వరలోనే బాలికా రక్షక టీం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూన్ 5:** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ల పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధోమధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను, హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామ న్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టు కుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని సీతక్క వెల్లడించారు.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**రాయ్‌పూర్, జూన్ 5:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం మృతి చెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ.కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో డీఆర్జీ, ఎస్టీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. సుధాకర్ మృతికి సంబంధించి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది.

# మర్రి మొక్కను నాటిన ప్రధాని మోదీ

## మొక్కలు నాటే కార్యక్రమానికి మోదీ నాయకత్వం

## ఢిల్లీలో 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభం



న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఏక్ పెడ్ మా కే నామ్ చొరవ కింద మోదీ ఒక మర్రి మొక్కను నాటారు. ఆరావళి శ్రేణిలోని 700 కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులను తిరిగి పెంచే లక్ష్యంతో చేపట్టిన ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా ఈ మొక్కను నాటారు. ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా, గుజరాత్ సహా నాలుగు రాష్ట్రాలలోని 29 జిల్లాల్లో ఆరావళి కొండల చుట్టూ ఉన్న ఐదు కిలోమీటర్ల బఫర్ ప్రాంతంలో పచ్చదనాన్ని విస్తరించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. అటవీకరణ, తిరిగి అడవుల పెంపకం మరియు నీటి వనరుల పునరుద్ధరణ ద్వారా ఆరావళి జీవవైవిధ్యాన్ని పెంచడం దీని లక్ష్యం. ఈ ప్రాంతం యొక్క నేల సంతానోత్పత్తి, నీటి లభ్యత మరియు వాతావరణ స్థితిస్థాపకతను మెరుగుపరచడం కూడా దీని లక్ష్యం. ఈ ప్రాజెక్టు స్థానిక సమాజాలకు ఉపాధి మరియు ఆదాయ ఉత్పత్తి అవకాశాలను అందించడం ద్వారా వారికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ సందర్భంగా, ఢిల్లీ ప్రభుత్వం యొక్క స్థిరమైన రవాణా చొరవ కింద 200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రధానమంత్రి మోదీ జెండా ఊపి ప్రారంభించారు, ఇది స్వచ్ఛమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహిస్తుంది మరియు పర్యావరణ సమతుల్యత పట్ల దేశం యొక్క సమిష్టి బాధ్యతను సూచిస్తుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులు తమ సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలని మరియు గ్రహాన్ని రక్షించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి చేసే ప్రతి చర్య మార్పు తెస్తుంది మరియు సమిష్టి ప్రయత్నాలు భవిష్యత్ తరాలకు పచ్చని భూమికి దారితీస్తాయి అని అధ్యక్షుడు ముర్ము ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో రాశారు. పర్యావరణ అనుకూల ప్రవర్తనను ప్రోత్సహించాలని ఆమె ప్రజలను కోరారు. ఉపాధ్యక్షుడు ధనర్ ఇలా రాశారు, అన్ని జీవుల సంక్షేమం గ్రహం యొక్క ఆరోగ్యంతో అంతర్గతంగా ముడిపడి ఉంది. అందరికీ పచ్చదనం, పరిశుభ్రత మరియు మరింత స్థితిస్థాపక భవిష్యత్తు కోసం సమిష్టి చర్య తీసుకోవాలని కూడా ఆయన పిలుపునిచ్చారు.

పర్యావరణాన్ని పరిరక్షించడంపై ప్రధానమంత్రి మోదీ ఒక వీడియోను పంచుకున్నారు. పర్యావరణాన్ని పచ్చగా మరియు మెరుగ్గా మార్చడానికి అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న వారందరినీ ఆయన అభినందించారు.

# తెలంగాణలో గ్రీన్ కవర్ 24% నుంచి 31%కి పెరుగుదల

## హరిత హారం కార్యక్రమం హరిత విప్లవాన్ని సృష్టించింది

## కేసీఆర్ నాయకత్వంలో అమలైన హరితహారం



హైదరాబాద్, జూన్ 05 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలైన హరిత హారం కార్యక్రమం రాష్ట్రంలో హరిత విప్లవాన్ని సృష్టించిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో గ్రీన్ కవర్ 24% నుంచి 31%కి పెరిగిందని అంటే 7.7% వృద్ధిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. మొత్తం 250 కోట్ల మొక్కలు నాటి, రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ దని కొనియాడారు. తాము మేం కేవలం ఆకుపచ్చని తెలంగాణ గురించి మాట్లాడలేదని కలను సాకారం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పర్యావరణ పరిరక్షణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొక్కల నాటే హరిత నిధిని 53% తగ్గించిందని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో చెట్లను నరికివేసి, పర్యావరణానికి, అక్కడి వన్యప్రాణులకు తీవ్ర నష్టం కలిగించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యావరణ విధ్వంసంతో పాటు పాలనలో కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని మండిపడ్డారు. హెచ్‌సీయూలో చెట్లు రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యలకు బలైపోయాయని హెచ్‌సీయూ అటవీ ప్రాంతాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ కేవలం నినాదం కాదు.. అది మన బాధ్యత అని తెలంగాణ ప్రజల కోసం తాము ఈ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

# పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాలి

## భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు పెంపకమే పరిష్కారం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

న్యూ ఢిల్లీ, జూన్ 05 (తీన్మార్ న్యూస్): భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు పెంపకమే పరిష్కారమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో తన కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అట్లాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు ఏక్ పేడ్ మా కే నామ్ నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని చెప్పారు.

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

### నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల

### 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు..



**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

# మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

### మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం

### తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు



**హైదరాబాద్, జూన్ 5:** మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు. ఆస్పత్రిలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని సజ్జనార్ అభినందించారు.

# సౌతాఫ్రికాలో రోడ్డు ప్రమాదం

### హైదరాబాద్ యువకుడు దుర్మరణం



**హైదరాబాద్, జూన్ 5:** సౌతాఫ్రికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మారుతీనగర్‌కు చెందిన లిఖిత్ గౌడ్ అనే యువకుడు సౌతాఫ్రికా వెళ్లాడు. అయితే అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో లిఖిత్‌గౌడ్ మృతి చెందాడు. వివరాల్లోక వెళితే.. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో బాలాపూర్ మండలం మీర్‌పేట్ కార్పొరేషన్ లోని మారుతీ నగర్‌కు చెందిన దుర్గాపతి ప్రమోద్‌గౌడ్ కుమారుడు లిఖిత్‌గౌడ్(27) ఏడాదిన్నర క్రితం సౌతాఫ్రికాలోని బొత్స్వానాలోని స్ప్రెట్ డ్రిల్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉద్యోగంలో చేరాడు. అక్కడ తన మిత్రులతో కలిసి ఉంటున్నాడు. గత నెల 30న కంపెనీ పని నిమిత్తం సిబ్బందితో కలిసి కారులో వెళ్తుండగా వేగంగా దూసుకువచ్చిన భారీ వాహనం వారి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లిఖిత్ గౌడ్ అక్కడికక్కడే దుర్మరణం పాలయినట్టు- కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం విషయం తెలియగానే లిఖిత్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చెట్టంత కొడుకు ఇక లేడనే విషయాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. కాగా లిఖిత్ మృతదేహానికి పోస్టుమార్టం కార్యక్రమాలు పూర్తి చేసి మీర్‌పేట్‌కు పంపించడానికి అక్కడి భారత హైకమిషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు


# ఇంటి నిర్మాణం కోసం లంచం డిమాండ్

### ఎసిబికి దొరికి పోయిన ఆర్ఐ



**నిర్మల్, జూన్ 5:** కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించడానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపోయాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. డిఎస్పి విజయ్‌కు మార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడగడం నేరమని అన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని శుక్రవారం కరీంనగర్ కోర్టు హాజరుపరిస్తామని పేర్కొన్నారు.

# బ్యాగులో మహిళ మృతదేహం



### కేసును ఛేదించిన పోలీసులు

### నేపాల్ యువతిగా గుర్తింపు..

### హంతకుడూ నేపాలీయుడే

**హైదరాబాద్,జూన్ 5 :** హైదరాబాద్ నగర శివారులోని బాచుపల్లిలో ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించిన పోలీసులు.. మృతదేహాన్ని నేపాల్‌కు చెందిన యువతిగా గుర్తించారు. నేపాల్‌కు చెందిన విజయ్ అనే వ్యక్తి మే 23న యువతిని హత్య చేసి మృతదేహాన్ని ట్రావెల్ బ్యాగ్‌లో పెట్టి బాచుపల్లి-మియాపూర్ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో పడేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేపీహెచ్‌బీలో నిందితుడు సూట్ కేస్ కొనుగోలు చేసినట్టు- పోలీసులు ఆధారాలు సేకరించారు. బుధవారం ఉదయం ట్రావెల్ బ్యాగులో మహిళ మృతదేహం కలకలం రేపింది. ఇక్కడ రెండు రోజులుగా దుర్వాసన వస్తుండటాన్ని వాహనదారులు గుర్తించారు. బుధవారం సమస్య మరింత పెరగడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పెద్ద ట్రావెల్ బ్యాగును తెరిచి చూడగా 25-35 ఏళ్ల మధ్య వయసున్న మహిళ మృతదేహం కనిపించింది. మెడలో మంచానికి ఉపయోగించే నవారు ఉండటాన్ని గమనించి ఆమెను హత్య చేసి ఉంటారని, ఎక్కడో వేరే ప్రదేశంలో హతమార్చి ఇక్కడికి తీసుకొచ్చి పడేసి ఉంటారని భావించారు. ఒంటిపై ఎరుపు రంగు పంజాబీ దుస్తులు, చేతికి మట్టి గాజులు ఉన్నాయి. మృతదేహం తీరును బట్టి వారం నుంచి పది రోజుల క్రితం చనిపోయినట్లు- నిర్ధారించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించడంతో పోలీసులు నాలుగు బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు.

# మంత్రి కొండా సురేఖకు అస్వస్థత

### కేబినేట్ భేటీకి వెళుతుండగా ఘటన



**హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణ దేవాదాయశ్రాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

### హుటాహుటిని ఎఐజి ఆస్పత్రికి తరలింపు

### ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 5:** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# సౌదీలో గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

### కేటీఆర్ చొరవతో సొంతూరుకు మృతదేహం రాక



**హైదరాబాద్, జూన్ 5:** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతుకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్ళారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు- రావడంతో అక్కడే చనిపోయారు. సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విస్లావత్ బాబ్యను కడసారైనా చూసుకోలేమంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలియజేశారు. భారత విదేశాంగ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పక్రియను పూర్తి చేసేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని దౌత్యకార్యలయానికి అందించారు. ఇంతేకాదు తాను విదేశీ పర్యటనలో ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. కేటీఆర్ చొరవతో విస్లావత్ బాబ్య మృతదేహం రాత్రి స్వగ్రామానికి చేరడంతో గురువారం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చివరి చూపు నోచుకుంటామో లేదో అని ఆందోళన ఉన్న తమకు అండగా నిలిచిన కేటీఆర్, అంజయ్య యాదవ్‌లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

### కారును ఢీకొన్న డిసిఎం..చిన్నారి మృతి

**జగిత్యాల, జూన్ 5:** జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్న కారు డిసిఎం ఢీకొట్టడంతో ఓ చిన్నారి మృతి చెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వరుడు తీవ్రంగా గాయపడడంతో పెళ్లి ఆగిపోయింది. క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెళ్లి బృందం నాందేడ్ నుంచి హుజూరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడునెలల చిన్నారి మరణించగా, వరుడు తీవ్రంగా గాయపడ్డాడు. నాందేడ్‌కు చెందిన పెండ్లి బృందం హుజూరాబాద్‌కు కారులో వెళ్తున్నది. అందులో వరుడితోపాటు మరికొందరు ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 4 గంటల సమయంలో కొండగట్టు పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డు సమీపంలో ఓ మామిడికాయల లోడుతో వెళ్తున్న డీసీఎం.. కారును ఢీకొట్టింది.

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు


## స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
## ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
## బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




బెంగళూరు : చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టీరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

# బాధిత కుటుంబాలకు ఆర్సీబీ సంతాపం

## రూ.5 లక్షల నష్ట పరిహారం ప్రకటన



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ కప్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన సంబరాలలో మరణించినవారి సంఖ్య 11కి చేరింది. అలాగే 30 మందికి పైగా గాయపడ్డారని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి ముగిసిన ఫైనల్లో మాజీ రన్నరప్ పంజాబ్ కింగ్స్ పై 6 పరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ మధ్యాహ్నం.. బెంగళూరుకు సిటీకి చేరుకున్న క్రికెటర్లకు అభిమానులు పెద్దయెత్తున స్వాగతం పలికారు. క్రికెటర్లు చిన్నస్వామి స్టేడియానికి చేరుకున్న క్రమంలో అభిమానులు భారీగా తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇందులో ప్రాణనష్టం సంభవించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆర్సీబీ ఫ్రాంచైజీ, కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్సీఏ) నష్ట పరిహారాన్ని ప్రకటించింది. సంబరాల సందర్భంగా తొక్కిసలాట జరిగి అభిమానులు మరణించడంపై ఫ్రాంచైజీ, కేసీఏ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల నష్ట పరిహారాన్ని ప్రకటించాయి. ఈ సాయం పోయిన ప్రాణాలకు రీప్లేస్ లాంటిది కాదని, దుఖ సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ వంతు ప్రయత్నమిదని సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాయి. ఇక తొక్కిసలాట జరగడంతో చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన అభినందన సభ, క్రికెటర్ల వ్యాఖ్యానం కూడా రద్దు చేశారు. తాజా తొక్కిసలాట ఘటనపై ఆర్సీబీ అభిమానులతోపాటు క్రికెట్ ప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 18 ఏళ్ల తర్వాత కప్ గెలిచిన ఆనందం కంటే తోటి అభిమనులు చనిపోవడం కలిచి వేస్తుందని పేర్కొన్నారు. ఇక పెద్ద సంఖ్యలో అభిమానులు వస్తారన్న అంచనాతో పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రమాదం జరిగింది. ఆటగాళ్లు నగరంలోకి ఎంటరైనప్పటి నుంచి అభిమానులు వారితోపాటే గుంపులు గుంపులుగా స్వాగతం చెప్పారు. అలాగే సీఎంతో సమావేశం అనంతరం ఓపెన్ టాప్ లో పర్యటన చేయాల్సి ఉండగా, రద్దీ కారణంగా దీన్ని కూడా రద్దు చేశారు. అయితే క్రికెటర్లను చూడాలనే స్టేడియానికి పెద్దయెత్తున అభిమానులు చేరుకోవడం, ఈ క్రమంలో ఎత్తైన గోడలు, చెట్లు, ముళ్లె కంచెలు ఎక్కడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



# నచ్చితే గుండెల్లో పెట్టుకుని పూజించుకోండి..

11 మందిని బలితీసుకున్న బెంగుళూరు తొక్కిసలాట.. మనకేమని సందేశం ఇచ్చినట్టు..? పదేళ్లయినా నిండని పసివాడు మృతదేహమై కనిపిస్తే అతడి కుటుంబానికి ఎదురయ్యే దుఃఖానికి ఏమని ఖరీదు కట్టగలం..? విజయోత్సవాలు కాస్తా విషాదాంతాలుగా మారడాన్ని, అభిమానాలే ఆయుష్షు తీసుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోగలం..?అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ గెలిచి.. టైటిల్ కొట్టి.. అదే జోష్‌లో ట్రోఫీ నెత్తిన పెట్టుకుని తొలిసారి బెంగళూరుకు వచ్చిన ఆర్సీబీ టీమ్‌కి సన్మాన కార్యక్రమం.. వేదిక బెంగళూరు చిన్నస్వామి స్టేడియం. చివరికది పెను విషాదంగా మారి 11 మంది అభిమానుల సంతాప సభ ఔతుందని ఎవరనుకున్నారు? 50 మంది స్ట్రెచర్ల మీద ఆస్పత్రికి తరలివెళ్తారని ఎవరనుకున్నారు?ఎన్నో పరాభవాలు చూశాక%ొ% 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత తమ అభిమాన జట్టు టైటిల్ కొట్టిందంటే ఆ కిక్కే వేరు. సెలబ్రేట్ చేసుకుని తీరాల్సిన సంబరమే అది. కానీ.. అక్కడుండాల్సిన కనీస విచక్షణ ఏమైనట్టు? గేట్లు బద్దలయ్యేలా దూసుకెళ్లి లాఠీచార్జికి సైతం లొంగనంత సాహసం ఎవరు చేయమన్నట్టు? ఒక్కో మృతుడి కుటుంబానికీ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కన్నడ ప్రభుత్వం. పరిహారాలెలాగూ వస్తాయి.. పోయిన ప్రాణాలు తిరిగి రావుగా?సినిమా రిలీజులు కూడా అభిమానుల చావును కోరుకుంటే దాన్నేమనాలి? తమ ఆరాధ్య నటుడి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్ షో చూద్దామని ఆశపడ్డ ఒక చిన్నోడు, తొక్కిసలాటకు చిక్కి, ఇప్పుడు జీవచ్ఛవంలా మారాడు. మొన్నీమధ్యే బిగ్‌బాస్ ఫేమ్ ఒకరు టైటిల్ గెల్చుకున్న ఆనందంలో ఊరేగింపు చేసుకుంటే అతగాడి అభిమానుల ఓవరాక్షన్ మిగతావాళ్లకు ప్రాణాంతకంగా మారింది. అతిభక్తితో మితిమీరిన విశ్వాసాలతో స్వామీజీల ఆశీర్వాదాల కోసం ఎగబడ్డప్పుడు కూడా తొక్కిసలాట ట్రాజెడీలే క్లయిమాక్సులౌతాయి. రాజకీయ పార్టీల ప్రచార సభలకు, సినిమా ఆడియో ఫంక్షన్లకు వెళ్లి తిరిగొస్తున్నప్పుడు రోడ్డుప్రమాదాల్లో పోయే ప్రాణాలు కూడా విలువ కట్టలేనివే!సినిమా సెలబ్రిటీలు, క్రికెటర్లు అంటే ఎందుకంత మోజు? ఎదురుగా లక్షలాది మంది కనిపిస్తున్నా చంటిపిల్లలు, కుక్కపిల్లలతో వస్తారా? క్రికెట్‌ను క్రికెట్‌లాగే చూడాలి. కిక్కు కావాలంటే కేరింతలు కొట్టాలి.. అల్లరి చేయాలి. అంతేగానీ అర్ధరాత్రి అపరాత్రీ చూసుకోకుండా ఎగేసుకుంటూ పోతే ఇదిగో ఇవేగా పర్యవసానాలు?ఇలా వెర్రెక్కిపోయే పిచ్చి అభిమానుల్లో ఎదిగీ ఎదగని కుర్రాళ్లున్నట్టే%ొ% బాగా చదువుకున్నవాళ్లు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవాళ్లు కూడా ఉండడం ఒక విషాదం. మనం ఇలా పిచ్చిగా అభిమానించడం వల్లే వాళ్ల పాపులారిటీలు పెరిగి సెలబ్రిటీలౌతారు. అభిమాన హీరోల ప్రతీ మూమెంట్‌ను సెలబ్రేట్ చేసుకోబోయి మనమే ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నాం. మన అత్యుత్సాహాలే మన పాలిట మృత్యువులౌతున్నాయా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్..!



సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2025 టోర్నీలో సెమీఫైనల్ చేరి ఈ ఘనత సాధించిన అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు. బుధవారం జరిగిన పురుషుల క్వార్టర్ ఫైనల్లో 38 ఏళ్ల వయసున్న నొవాక్ జకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో ప్రపంచ మూడో ర్యాంకర్ అయిన అలెగ్జాండర్ జ్వెరెవ్(జర్మనీ)ని ఓడించాడు. ఈ విజయంతో జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. రఫెల్ నాథల్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు. అంతేకాకుండా జకోవిచ్‌కు ఇది 51వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్. ఇది ఒక కొత్త రికార్డు. మూడు గంటల పాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన జ్వెరెవ్ 6-4తో సొంతం చేసుకున్నాడు. మొదటి సెట్ కోల్పోయిన తర్వాత జకోవిచ్ తన ఆటను మెరుగుపర్చుకున్నాడు. అద్భుతమైన డ్రాప్ షాట్స్, బలమైన డిఫెన్స్‌తో జ్వెరెవ్‌ను ఇబ్బంది పెట్టాడు. జకోవిచ్ తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌పై పట్టు సాధించాడు. కీలక సమయాల్లో బ్రేక్ పాయింట్లను మార్చుకోవడంలో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏఎస్‌లతో పాటు 42 విన్నర్లు కొట్టాడు. 29 తప్పిదాలు చేసిన జకోవిచ్.. 35 డ్రాప్ షాట్స్ ఆడి 121 పాయింట్స్ సొంతం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ 4 ఏస్‌లు, 38 విన్నర్స్ కొట్టాడు. 44 అనవసర తప్పిదాలు చేసిన జ్వెరెవ్.. 12 డ్రాప్ షాట్స్ మాత్రమే ఆడి 101 పాయింట్స్ సాధించాడు. సెమీఫైనల్లో ప్రపంచ నెంబర్ వన్, జాన్నిక్ సిన్నర్(ఇటలీ)తో జకోవిచ్ తలపడనున్నాడు. బుధవారమే జరిగిన మరో క్వార్టర్ ఫైనల్లో సిన్నర్ 6-1, 7-5, 6-0 అలెగ్జాండర్ బుబ్లిక్(కజకిస్థాన్)ను చిత్తు చేశాడు. సిన్నర్ ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క సెట్ కూడా కోల్పోలేదు. జకోవిచ్, సిన్నర్ మధ్య హెడ్-టు-హెడ్ రికార్డు 4-4తో సమంగా ఉంది. అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన గత మూడు మ్యాచ్‌ల్లో సిన్నర్ గెలవడం గమనార్హం. ఈ క్రమంలోనే సెమీఫైనల్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ ఓపెన్ సాధించిన జకోవిచ్.. 25వ గ్రాండ్ స్టామ్ టైటిల్‌పై కన్నేసాడు. మరో సెమీఫైనల్లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్, ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టి తలపడుతున్నారు.

# ముందే హెచ్చరించిన గౌతమ్ గంభీర్!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ సంబరాలు విషాదంగా ముగిసాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది అభిమానులు స్టేడియం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో తొక్కిలాసట జరిగింది. ఈ అనూహ్య ఘటనతో ఆర్‌సీబీ సంబరం చిన్నబోయింది.%జ%ఐపీఎల్ 2014 సీజన్‌లో గౌతమ్ గంభీర్ సారథ్యంలోని కోల్‌కతా నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. ఈ విజయాన్ని కేకేఆర్ సెలెబ్రేట్ చేసుకుంది. ఈడెన్ గార్డెన్స్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహించింది. అయితే ఈ వేడుకల్లో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో అభిమానులు ఈడెన్ గార్డెన్స్‌కు తరలివచ్చారు. అభిమానులను కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీ చార్జీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకున్నా.. అభిమానులపై పోలీసులు లాఠి చార్జీ చేయడంపై గంభీర్ ఆవేదనకు గురయ్యాడు. ఈ ఘటనపై హిందూస్తాన్ టైమ్స్ దినపత్రికకు రాసిన కాలమ్‌లో విచారం వ్యక్తం చేశాడు. భవిష్యత్తులో ఇలాంటి వేడుకల్లో పాల్గొనని పేర్కొన్నాడు. 'కేకేఆర్ సన్మాన కార్యక్రమంతో కోల్‌కతా ప్రజలకు కలిగిన అసౌకర్యం పట్ల నేను నిరాశ చెందాను. భారత క్రికెట్ అభిమానులు.. ఈ ఆటకు అత్యంత ముఖ్యమైన వాటాదారులు. కానీ వారిని సరిగ్గా ట్రీట్ చేయలేదు. అమాయకులపై లాఠీ ఛార్జ్ జరిగింది. దేవుడి దయతో కేకేఆర్ టీమ్ ఎన్నో ట్రోఫీలు గెలుస్తుంది. కానీ నేను మాత్రం ఇలాంటి సన్మాన కార్యక్రమాలతో పాటు విజయోత్సవ వేడుకల్లో పాల్గొనను'అని గంభీర్ తన కాలమ్‌లో ప్రస్తావించాడు. తాజాగా ఆర్‌సీబీ విజయోత్స వేడుకల్లో తొక్కిసలాట జరగడంతో గంభీర్‌కు సంబంధించిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. విజయోత్సవ వేడుకలను పూర్తిగా రద్దు చేయాలని నెటిజన్లు కోరుతున్నారు.

# కాజల్ వెయిటింగ్ ఫర్ ఏ ఛాన్స్..?



సౌత్ స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన కాజల్ అగర్వాల్ ఇప్పుడు అవకాశాలు లేక ఖాళీ అయ్యింది. పెళ్లైన భామలకు అవకాశాలు తక్కువగా వస్తాయి. ఐతే పెళ్లి తర్వాత కూడా స్టార్ హీరోయిన్స్ గా దూసుకెళ్లిన హీరోయిన్స్ చాలామంది ఉన్నారు. ముఖ్యంగా బాలీవుడ్ భామలైతే పెళ్లై పిల్లలు ఉన్నా కూడా ఎక్కడ వెనక్కి తగ్గినట్టు అనిపించరు. ఐతే వాళ్లు అక్కడ పెళ్లైనా గ్లామర్ షో విషయంలో కూడా లిమిట్స్ పెట్టుకోరు. మన దగ్గర ఆ లిమిటేషన్స్ ఉంటాయి కాబట్టే కాస్త వెనుకబడతారు. ఐతే కాజల్ విషయంలో మాత్రం తను సినిమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా కూడా సరైన ఛాన్స్ లు రావట్లేదు. తెలుగులో అమ్మడు టాప్ హీరోయిన్ గా దాదాపు మన స్టార్స్ అందరితో చేసింది కానీ ఇక్కడ ఆఫ్టర్ మ్యారేజ్ పెద్దగా అవకాశాలు రావట్లేదు. మంచు విష్ణు తో ఒక సినిమా, బాలయ్యతో ఒక అవకాశం వచ్చినా అవేవి అమ్మడికి ప్లస్ అవ్వలేదు. సత్యభామ అంటూ ఫిమేల్ సెంట్రిక్ సినిమా కూడా చేసిన కాజల్ ఆ సినిమా వల్ల కూడా ఎలాంటి ఉపయోగం కలగలేదు. అటు కోలీవుడ్ లో కూడా అమ్మడి పరిస్థితి అలానే ఉంది. ఐతే మంచు విష్ణు కన్నప్ప సినిమాలో ఒక రోల్ ఇచ్చాడు. అటు బాలీవుడ్ రామాయణ్ లో కూడా ఒక పాత్ర చేస్తుంది. ఇలానే వచ్చిన పాత్ర చాలని అనుకుంటే మాత్రం కాజల్ ఇక హీరోయిన్ గా కాకుండా సపోర్టింగ్ రోల్స్ మాత్రమే చేయాల్సి వస్తుంది. అందుకే కాజల్ ఒక మంచి అవకాశం కోసం ఎదురుచూస్తుంది. ఆ ఛాన్స్ రావడం అంటూ జరిగితే మళ్లీ తిరిగి అమ్మడు ఫాం లోకి రావాలని అనుకుంటుంది. కాజల్ కాస్త ట్రై చేయాలే కానీ అలాంటి అవకాశం తెలుగు నుంచి వస్తుందని చెప్పొచ్చు. ఎలాగు అమ్మడికి ఇక్కడ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. ఇక్కడే కాజల్ స్టార్ క్రేజ్ సొంతం చేసుకుంది. సో టాలీవుడ్ నుంచే అమ్మడికి ఒక లక్కీ ఆఫర్ రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఐతే ఛాన్స్ లు రావట్లేదు కదా అని సైలెంట్ అవ్వకుండా తన ప్రయత్నంగా ఫోటో షూట్స్ ఇంకా ఆడియన్స్ కి టచ్ లో ఉండే ప్రయత్నం చేస్తే బెటర్ అని చెబుతున్నారు సినీ విశ్లేషకులు.



# రొటీన్ గ్యాంగ్‌స్టర్ థగ్‌లైఫ్

## మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ. నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.



# నైట్ వేర్ లో శోభిత.. అక్కినేని కోడలి కొత్త పిక్స్ చూశారా?

నటి శోభిత ధూళిపాళ్ల అక్కినేని గురించి అందరికీ తెలిసిందే. నేషనల్ తో పాటు ఇంటర్నేషనల్ లెవెల్ లో గుర్తింపు సంపాదించుకున్న అమ్మడు.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేసే శోభిత.. అందాలు ఆరబోస్తూనే ఉంటోంది. గ్లామర్ షోతో నెటిజన్లను తెగ ఆకర్షిస్తుంటుంది అమ్మడు. తాజాగా నయా పిక్స్ ను పోస్ట్ చేసిన అమ్మడు.. ఒక్కసారిగా వైరల్ గా మారింది. క్రీమ్ కలర్ నైట్ వేర్ లో ఫొటోలు దిగిన శోభిత.. రకరకాల పోజులు ఇచ్చి అలరించిందనే చెప్పాలి. వాల్ చైర్ లో కూర్చుని సేద తీరుతూ రిలాక్స్ గా కనిపించారు. హెయిర్ లీవ్ చేసి కొంటె చూపుతో ఆకట్టుకుంది శోభిత. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫొటోస్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఒక్క పోజ్ వేరే లెవెల్ అని చెబుతున్నారు. కూల్ అండ్ రిలాక్స్ గా ఉంటూనే ఆకట్టుకుంటున్నారని సందడి చేస్తున్నారు. మేడమ్ సర్ మేడమ్ అంతే అంటున్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్ లోని తెనాలికి చెందిన శోభిత.. టీనేజ్ లోనే మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2013లో జరిగిన మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని కిరీటాన్ని జస్ట్ మిస్ అయింది. ఆ తర్వాత అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా పోటీలకు వెళ్లిన శోభిత.. ఇంటర్నేషనల్ లెవెల్ లో క్రేజ్ దక్కించుకుందనే చెప్పాలి.



# రష్మిక పెద్ద తప్పే చేసిందా?

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో చెప్పాల్సిన పనిలేదు. పాన్ ఇండియాలో అమ్మడు ఓ సంచలనం. తనకంటూ ఓ బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. నటిగానే కాక తనదైన మార్క్ చలాకీతనంతోనే తనలో ప్రత్యేకతను చాటింది. నేచురల్ పెర్ఫార్మర్ గా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంది. టాలీవుడ్...బాలీవుడ్ లో తిరుగులేని నాయికగా దూసుకుపోతుంది. సికిందర్ రూపంలో భారీ వైఫల్యం ఎదురైనా ఆ ప్రభావం ఎక్కడా చూపించలేదు. తాను అందుకోవాల్సిన అవకాశాలు అందుకుంటూనే ఉంది. రెండు భాషల్లోనూ ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్ లో మరింత ఫోకస్ట్ గా పనిచేస్తుంది. ప్రచారం లో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలుస్తుంది. అయితే ఎంతటి ట్యాలెంటెడ్ అయినా అప్పుడ ప్పుడు తప్పిదాలతో దొరికిపోతుంటారు. ఒక్కోసారి అవసారి అవి ప్రభావిన్ని చూపిస్తుంటాయి. కొన్నిసార్లు ఎలాంటి ప్రభావం లేకుండా కనిపిస్తుంది. కానీ దొర్లిన తప్పిదం మాత్రం నెగివిటీకి దారి తీస్తుంది అన్నది వాస్తవం. అందుకు %-%సికిందర్%-% తప్పిదమే ఇప్పుడు నెట్టింట హైలైట్ అవుతుంది. ఈ సినిమా రిలీజ్ అయి నెలలు గుడుస్తుంది? కానీ అంతటి ప్రతిభావంతురాలు సికిందర్ లో పాత్రకి ఎలా కమిట్ అయిందంటూ విమర్శ నాస్త్రాలు సంధించడం మొదలైంది. ఇది ఆలస్యంగా మొదలైనే వైరల్ గామారుతోంది ఇప్పుడిప్పుడే. %-%సికిందర్%-% లో రష్మిక పాత్రను ఎంతో సిల్లీగా తీసి పారేస్తున్నారు. సినిమా మొదలైన 30 నిమిషాల్లోనే రష్మిక రోల్ చనిపోతుంది. అటుపై ఆ పాత్ర సల్మాన్ ఖాన్ కు దెయ్యం రూపంలో కనిపిస్తుంది. సినిమాలో ఈ సన్నివేశాలు ఎంతో గందరగోళంగా ఉంటాయి. ఎలాంటి ఎమోషన్ క్యారీ అవ్వదు. పై పెచ్చి ఆశ్చర్యపోవడం అన్నది ప్రేక్షకుల వంతు అవుతుంది. రష్మిక ఈ పాత్ర ఎలా అంగీకరించింది? అన్న డౌట్ రెయిజ్ అవుతుంది. సల్మాన్ ఖాన్ -మురగదాస్ సినిమా అని ఒప్పుకుందా? ఇంకేమి ఆలోచించలేదా? అన్న సందేహం కలుగుతుంది.

# లోకేశ్ కనగరాజ్‌తో అమీర్ చిత్రం

## ధృవీకరించిన బాలీవుడ్ స్టార్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమీర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు- గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ- ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు- అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463